అనుక్షణం
బాధ గుండెల్ని
పీల్చి పిప్పిచేస్తుంటే
అంతకంటే
నరకం వుందా?

# ఐతా చంద్రయ్య కథ

## ఎవరికి ఎవరు?

"రేపు ముఖ్యమంత్రిగారొస్తార్గా..."

"నిన్నో మంత్రిగారొచ్చెళ్లారుగందా!"

"ఔను రేపు ముఖ్యమంత్రిగారొస్తారని తెలిసే ఆ మంత్రిగారు ముందొచ్చి వెళ్లార్ట!'

"ఆయన గారేమిచ్చి వెళ్లారని ఈయన గారు రావడం? శుష్క వాగ్దానాలు, శూన్య హస్తాలూనూ. ఎదవగోల!" అందామనుకున్న పైడిరాజు గొంతు పెగల్లేదు. నాలుకలో ముల్లిరిగినట్టయింది. ఎటుబోయి ఎటొస్తుందోననే భయంతో.

పైడిరాజు మూన్నెళ్ళ కూతురు పంచప్రాణాలరచేతిలో పెట్టుకుని గుక్కపట్టి ఏడుస్తోంది. ఆ బుజ్జిదాన్నెలా సముదాయించాలో అర్థంగాక వెర్రెత్తి పోతుందతనికి. అతని అర్థాంగి గంగ పరిస్థితి అంతే. దిక్కులు చూస్తూ కూర్చుంది.

నాల్రోజుల్రకితం...

గంగమ్మతల్లినే నమ్ముకుని పొట్టబోసుకుంటున్న తన్లాంటి వారెవ్వరూ సముద్రంలోకి వెళ్ళరాదనే హెచ్చరిక కాళ్లూచేతులు కట్టిపడేసింది.

ఫూటుగా తాగిన పోరంబోకు కోపతరంగాలకుమల్లే ఉవ్వెత్తున లేచి ఒడ్డుకు తలబాదుకుంటూ ఫెడేల్ ఫెడేల్మని ఏడుస్తున్న సముద్రపు అలలు గందరగోళం సృష్టిస్తున్నాయి. రేసుగుర్రాల్లా పరుగెత్తుకొస్తున్న ఈదురుగాలుల హోరు చెవులకు తూట్లు పొడుస్తోంది. స్వచ్ఛంగా, శుభ్రంగా కనిపించిన ఆకాశం రంగుమారి విరవీగు



తొంది అప్పుడే పార్టీ మారిన రాజకీయ వినాయకుడిలా.

అందరి గుండెల్లో గుబగుబలు.

బలహీనుల లబలబలు.

భోరుమని ఏడ్వాలనిపించింది గంగకు.

అధికారుల ఆదేశం లోతట్టు ప్రాంతాల్లో సంచలనం రేపింది.

మూటాముల్లే సర్దుతున్నారు.

ఒకరి మీద పడి మరొకరు ఏడుస్తున్నారు.

కొన్ని గంటలు హాహాకారాల్తో అంగలార్చిన గూడెం మూగదై మరుభూమిగా మారింది.

తమ పాకకు తాళంవేసి ఆదరబాదరాగా సురక్షిత (పునరావాస కేంద్రం) ప్రాంతానికొస్తుంటే కళ్ళమ్మట నీళ్లాగలేదు పైడిరాజుకు.

మూడేళ్ళ క్రితం గంపెడాశల్ని మూటగట్టుకుని తనతో మూడుముళ్ళు వేయించుకుని ఏడడుగులు నడిచిన గంగ ఇప్పుడు మూడునెలల బాలింత. చంకలో పాపనెత్తుకుని శత్రుదేశాల సైనికులు తరుముకొస్తున్నట్టు గబగబా పరుగెత్తింది.

తనను కట్టుకుని అసలేం సుఖపడిందని గంగ! పెళ్ళయిన సంవత్సరందాకా సవతి అత్త సాధింపులు, సిగపట్లు భరించింది. ఆ తరువాత పెళ్ళయి సంవత్సరమైనా కడుపు పండలేదని లోకులు కాకులై పొడుచుకు తింటుంటే పరమేశ్వరుడ్ని ప్రార్థించిందే తప్ప పల్లెత్తు మాటన్లేదెవర్నీ. ఎన్నో నోములు నోచింది. ఉపవాసాలు చేసింది. వ్రతాలాచరించింది. నోము ఫలించిందన్న సంతోషం ఎంతోసేపు నిలువలేదు. చంటిగుడ్డుకు సరిపోయే పాలు గంగకు ప్రసాదించలేదా భగవంతుడు. డబ్బాపాలు వాడి తీరాలన్నాడు డాక్టర్. పైడిరాజు అంతరంగంలోంచి ఓ వేడి నిట్టూర్పు తోసుకొచ్చింది. అసలు లేనత్తకంటే గుడ్డత్త నయంగదా! అని సరిపెట్టుకున్నాడు. ఏడుస్తున్న గంగను నవ్వించగలిగాడు.

ఐదొందల మందికి సరిపోయే పునరావాస కేంద్రం ఐదువేల మందితో కిటకిటలాడ్తుంది. ప్రాణాలరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. దిక్కులేక పడుంటున్నారు నిరాశ్రయులు.

మొదటి రోజు చిన్నగా ప్రారంభమైన వర్షం కొద్దిసేపట్లోనే కుండపోతై విజృంభించింది. భయంకరమైన ఈదురుగాలులకు చెట్లు నరికినట్టు పడిపోతున్నాయి. గుడిసెలు గాల్లో కెగిరిపోతున్నాయి.

రెండోరోజు తుఫాను వర్షం జోరు హెచ్చిందేగాని తగ్గలేదు. ఈదురుగాలల వేగం ఎంత హెచ్చిందంటే పునరావాస కేంద్రం ఏ క్షణంలోనైనా ఎగిరిపోవచ్చనే అనుమానమొచ్చింది. వృద్ధుల హాహాకారాలు, పసిపిల్లల ఏడ్పులు గాలి-తరంగాల శబ్దాల్లో కలిసిపోతున్నాయి.

రోజంతా ఉపవాసం,. చంటిదాని ఆకలి కేకలు వినలేక అల్లాడిపోతున్నారు పైడిరాజు దంపతులు.

ప్రభుత్వం ఆహారపొట్లాలు పంపిస్తుందన్నారెవరో. నోళ్లు తెరుచుక్కూచున్నారంతా.

పైడిరాజు పాప గుక్కపట్టి ఏడుస్తోంది.

ఆకలి... ఆకలి... అందరికీ ఆకలి.

ఆకలి పదరలు నాపేదెట్లా?

ఆత్మారాముడు శాంతించేదెట్టా?

ఇంకాస్సేపట్లో పొట్లాలు వచ్చేస్తాయి. వస్తాయి. తప్పకుండా వస్తాయి. వచ్చి తీరుతాయి.

పొట్లాలు రానేలేదు. కేంద్రం చుట్టూ నీరొచ్చింది. ఆకాశం నిండా ఉరుములు

మెరుపులు. మబ్బులు మైమరచి ఆడుకుంటున్నాయి. అది రాత్రో పగలో సరిగా అర్థంగాని చీకటి. కాని అది పగలనే అనుకోవాలి.

తను పాలివ్వాలని ప్రయత్నించింది గంగ పాపకు. ఒక్క నిముషం చప్పరించి వదిలేసిన పాప మరింత గట్టిగా ఏడుపు లంకించుకుంది

పైడిరాజు వీపుమీదెవరో గట్టిగా కొట్టినట్టయుంది.

పాలివ్వగల తల్లులెవరైనా ఉన్నారేమోనని వాకబు చేసాడు. ఎవ్వరూలేరు. ప్ప లేరు. ఆ ఉంది. ఒకావిడుంది. ఆరునెలల బాబుకు పాలిస్తోంది. ఆదరబాదరాగా కాళ్లావేళ్ళాపడి తన పాపగ్గాడా కాసిని పాలిచ్చి ప్రాణదానం వెయ్యమన్నాడు.

"మరి నాకొడుక్కెలా?" వెనుకాముండా అంది.

ఆందోళన దోబూచులాడుతున్న పైడిరాజు దీనవదనం కరిగింవిదా తల్లి హృదయాన్ని

పైడిరాజు పాపగ్గాడా పాలిచ్చింది ఐదునిముషాలు. పాప శాంతించింది. ఆ తల్లికి మరోసారి దండం పెట్టుకున్నారు గంగ పైడిరాజులు.

వరండా కూడా ఖాళీగాలేని కేంద్రం అంతమందిని భరించలేకపోతోంది.

సముద్రం యుద్ధభేరి మోగిస్తూనేవుంది

పగబట్టిన .పాములా వర్షం కురుస్తూనే వుంది.


చలి... చలి... చల్లని చలి మంచు పడినట్టుంది. ఎముకలు కొరికే చలి. శరీరాన్ని మంచుముద్దలుగా మార్చేస్తున్న చలి. వెంటతెచ్చిన గుడ్డల్ని సర్దుకు కప్పుకున్న ఆగని చలి. అబ్బా చలి. హమ్మా చలి!!!

పాప వణుకుతూనే నిద్రపోతోంది.

మళ్ళీ తెల్లవారింది కాబోలు వెలుతురు కేంద్రంలోకి చొచ్చుకొచ్చింది.

అది మూడవరోజు.

ఆకలి... ఆకలి... ఆకలంటే ఆకలిగాదు నరాలను నలిపేసే ఆకలి... పేగుల్ని



కొరుక్కుతినే ఆకలి. ప్రాణాలను పీక్కుతినే ఆకలి. ఆందోళన... అసహనం... నిస్సహాయత.

జలుబు, జ్వరంతో కుస్తీపడుతూ పలవరిస్తున్న ఓ ముసలావిడ శాశ్వత నిద్రలోకి జారుకుంది. గొల్లుమన్నాయి కొన్ని కంఠాలు. ఆకలే. అమ్మా ఆకలే పిల్లల అరపులు విన్నా విననట్టే ఉంటున్న తల్లిదండ్రుల గుండెల్లో గుబులు.

ఒకటికీ రెంటికీ బయటికి వెళ్ళడానికి భయపడుతున్నారు పిల్లలు. దుర్వాసన గుప్పుమంది. మీ పిల్లలంటే మీ పిల్లలని తిట్టుకుంటున్నారు పెద్దలు.

పైడిరాజు పాప నిద్రలేచి రాగాలాపన ప్రారంభించింది. పాపను శాంతపరిచేందుకు తన శక్తియుక్తులన్నీ ప్రయోగిస్తోంది గంగ. పాలులేని రొమ్ము పాప నోట్లోకెళ్ళింది. ఆతృతగా కాస్సేపు చప్పరించి నోర్మూసుకుంది పాపా తాత్కాలికంగా.

కొన్నివేల జతల కళ్లు కేంద్రం బైటికి ఆకాశం వైపూ చూస్తున్నాయి. వర్షం ముసురుగా మారింది.

పట్టణం రోడ్లమీది నీరు కేంద్రం చుట్టూ అలుముకున్న నీటితో కలిసి పెద్ద శబ్దంతో ప్రవహిస్తోంది.

పశు కళేబరాలు.. కుళ్ళిపోయిన ఇండ్ల అవశేషాలు... మరింకేవోవో కొట్టుకుపోతున్నాయి. ఇంటిపైకప్పుల మీద గువ్వల్లా కూచున్న జనాల కంటనీరు కూడా కొట్టుకుపోతోంది.

గంటలు గడుస్తున్నాయి.

చలి చంపేస్తోంది. ఆకలి దంచేస్తోంది.

ఎవరివద్దా ఏమీలేవు తినేందుకిప్పుడు.

పొట్లాలు రావా! రావాలే! వస్తాయి. పంపిస్తారు. అదో ఆకాశంలో ఏదో శబ్దం. హెలీకాప్టర్ లాగుంది;. ఇంటిపైకప్పుల మీదున్న జనాలు లేచి నిల్చున్నారు ఆశగా.

పదినిముషాలు గగనవిహారం చేసి తోక ముడిచింది హెలికాప్టర్. కంటినీరు తెరుచుకున్న నోళ్ళల్లోకెళ్ళింది ఉప్పగా.

మధ్యాహ్నం వరకు నీటిమట్టం తగ్గింది.

పైడిరాజు పాప మరికొందరు పాపల్తో శృతి కలిపింది. గంగకేం చెయ్యాలో తోచడం లేదు. ఏడ్చి ఏడ్చి పాప ఏమైపోతోందోననే భయం పీడిస్తోంది.

నిన్నటి తల్లి ఎక్కడుందోనని కేంద్రమంతా పలుసార్లు వెతికి నిరాశతో తిరిగొచ్చాడు పైడిరాజు.

"ఊరుకోమ్మా ఊరుకోవే" తనవంతు ప్రయత్నం చేసాడు ఎత్తుకుని లాభంలేదు.

బజార్లో నీటిమట్టం మరింత తగ్గింది.

మళ్ళీ ఆకాశంలో హెలీకాప్టర్ శబ్దం. మళ్లీ అలజడి. తడుస్తూ బజార్లోకొచ్చారంతా.. హెలీకాప్టర్ లోంచి పొట్లాలు జారిపడ్తున్నాయి. ఒకరినొకరు శత్రువుల్లా తోసుకుంటూ నెట్టుకుంటూ అందుకుంటున్నారు. ఇళ్ళపై కప్పులు ఖాళీచేసి నేలమీదకొచ్చారంతా.

నీటిలో ఉరుకులు... పరుగులు... దెబ్బలాటలు.

పైడిరాజుకో పొట్లాం దొరికింది. గంగ ముందుకు పరుగెత్తాయతని కాళ్ల ఆనందంతో. గంగముందు పొట్లాం విప్పుకుంది.

పులిహోర. కమ్మని పులిహోర. గుమగుమ లాడే పులిహోర. అమృతదాయని పులిహోర,

గబగబా తానింత నోట్లో కుక్కుకుని మిగిలాది గంగ ముందుంచి తినమన్నాడు. ఏడ్చి ఏడ్చి అలసిన పాపను ఆందోళన, భయం నిండుకున్న కళ్ళతో చూపిస్తూ

''నాకొద్దు తినను... అంది. గంగ కలువకళ్ళలోంచి దూసుకొస్తున్న కన్నీటిబొట్లతో పాప చెంపలు మెరుస్తున్నాయి. గుండెల్నెవరో గట్టిగా పిండినట్టనిపించింది పైడిరాజుకు. కళ్లు తడయ్యాయి అతనికి తెలీకుండా.

''ఫర్వాలేదు తిను గంగా'' బలవంతంగా నోట్లో కుక్కాడు. తన కళ్ళల్లో ఊరిన నీరుబైటికి రాకుండా జాగ్రత్తపడుతూ.

పాపకు కాసిన్ని నీళ్లు పట్టారంతే.

సాయంత్రం... పరిస్థితి మరి కాస్త మెరుగైంది. సముద్రం హోరు తగ్గించింది. బలహీనమైన సూర్యకిరణాలు నేలమీది నీళ్ళ మడుగుల్లో తేల్తున్నాయి మెరుస్తున్నాయి గూడా.

వరుసగా పదిజీపులొచ్చాయొకేసారి. పోలీసులు, కార్యకర్తల మధ్య మంత్రిగారొస్తున్నారు. పీడితుల్ని పరామర్శించేందుకు.

పైడిరాజు పాప శక్తినంతా కూడదీసుకుని ఏడుస్తూ స్వాగతం పలికింది. కానీ ఆ స్వాగతం కేంద్రం లోపలే ఉండిపోయింది. జనాలంతా బయటకొచ్చేసారు.

ఎవరెవర్నో ఏదేదో అడుగుతున్నారు మంత్రిగారు హుషారుగా విషాదాన్ని మేళవించి.

''ఈరోజు ఉదయమే ఆహారం పొట్లాలందించాం సార్?'' అన్నాడొక ఆఫీసర్ చేతులు కట్టుకుని.

''మంచినీటి పాకెట్లు కూడా అందించాం సార్''

''అంటువ్యాధులింకా తగ్గలేదు సార్''

పునరావాస కేంద్రం ముందుకొచ్చారు మంత్రిగారు.

''రాబోయే ప్రమాదం ముందే ఊహించి వీరందర్నీ ఇక్కడికిచేర్చాం సార్'?



## పగటిదొంగ

సుబ్బారావ్ అడిగాడు చలపతిని—

''మీ ఇంట్లో పట్టపగలు దొంగలుపడి అంతా దోచుకుపోతుంటే చూస్తూ ఊరుకున్నావెందుకు?''

''ఏం చేయను!? ఎంతయినా వాడు మా ఇంటల్లుడుకదా?'' నెత్తి బాదుకుంటూ చెప్పాడు చలపతి.

—ఎ.రమణకుమార్ (విశాఖపట్నం)

ఎలా చేర్చిందీ చెప్పలేదు. లారీల్లో చేర్చారని అర్థమవ్వాలని గుట్టురట్టు కావద్దని.

"వీళ్లంతా అదృష్టవంతులు సార్. అక్కడే వుంటే ఈపాటికి కొట్టుకుపోయేవారు"

అధికారుల ఇకిలింతలు కార్యకర్తల సకిలింపులు.

"చంటిపిల్లలు పాలులేక ఏడుస్తున్నారండీ ఆకలితో చస్తున్నామండీ" చెబుతామనుకున్న పైడిరాజు నాపేశిందో పోలీసు లాఠీ ముందుకు రానివ్వలేదు.

మిమ్మల్ని చూస్తుంటే నా గుండె తరుక్కుపోతుంది. మీ కష్టాలు నా కష్టాలుగా భావిస్తున్నాను. మీకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నాను. మీకేం కావాలో మాకు బాగా తెలుసు. అన్నీ పంపేస్తాం" చిన్న ఉపన్యాసమిచ్చి వెనుదిరిగారు మంత్రిగారు.

"దయచేసి నన్ను పోనియ్ పోలీసుబాబూ" దేవరించాడు పైడిరాజు.

"ఎందుకురా రాస్కెల్! పింజారీ వెధవ అంతా మంత్రిగార్కి స్వయంగా చెప్పాలా?'

"అదికాదండీ"

"మొహమ్మీద ఉమ్మేస్తా భడవా? నీ తాహతెంతని మంత్రిని కలుస్తావురా నాయాల" లాఠీ గాల్లోకి లేచింది.

"కాదండీ నాకో చంటిగుడ్డుందండీ. దానికి మూర్రోజుల నుండి పాలులేవండీ. తల్లిపాలు కూడా లేవండి"

"ఐతే... మంత్రిగారొచ్చి పాలివ్వాలా పుండాకోర్'?

గాల్లోకి లేచిన లాఠీ పైడిరాజు వీపుమీద పడలేదు. మెడమీద పడింది. ఒక్క తోపుకి కిందపడిపోయాడు, రక్తమంతా మొహమ్మీద ప్రవహించింది. అశక్తత ఆవహించింది.

"పాంపాడి పంపించమని అడుగుతానండీ" అంటూ లేచేలోగా మాయమయ్యాడు పోలీసు.

ఆకాశాన్ని మబ్బులు కప్పేస్తున్నాయి. జీపులు జెట్ విమానాలయ్యాయి. కబళిస్తున్న నిస్సత్తువతో పైడిరాజు శరీరం తూలుతోంది. నీటితెరలు కళ్ళను మసకబరిచాయి.

వర్షం మళ్ళీ తన ఉనికిని తెలుపుకుంటోంది. సముద్రం హోరు కొన్ని సంవత్సరాల నుంచి బాధపడుతున్న క్షయరోగి దగ్గులా వుంది.

చలిగాలి చూరుకు తల కొట్టుకుంటుంటే మాగన్ను నిద్ర మాయమైంది.

ఉదయపు కలువలా, రాత్రి కమలంలా నీరసంగా ఉన్న గంగ కళ్ళల్లో భయం పేరుకుపోతోంది. పాప నిస్త్రాణగా పడుకుంది.

నాల్గోరోజు ఉదయం హెలికాప్టర్ పొట్లాలు విసిరింది. కాలే కడుపుల్లోకి పులిహోర వెడుతుంటే రేపు ముఖ్యమంత్రి గారొస్తారనే వార్త వినబడింది.

పాపకు పాలు దొరకలేదు. దొరికిన నీళ్ల పట్టగానే కాస్త శక్తి వచ్చింది కాబోలు చిన్నగా ఏడ్చి ఊరుకుంది.

* * *

నాల్గోరోజు భయంకరంగా గడిచింది.

ఐదోరోజు ఆహార పొట్లాలు జీపుల్లో వచ్చాయి వర్షం తగ్గిన తరువాత.

గంగ పైడిరాజులు పొట్లాలు తినేసారు బాధతో. కాలు, చెయ్యి నిస్సత్తువగా ఆడిస్తోంది పాప. సగం మూసిన కళ్ళతో ఏడ్వడానికి శక్తి చాలక.

''ఈ తుఫాను ఇంకెన్ని రోజులుంటుందో''

''పాపనెలా దక్కించుకోవాలి! ఛ ఛ పాపకేం కాదు''

''మళ్ళీ వేటకెళ్ళగలనా? చేపలమ్మి గంగ నా పాపను సాకగలనా?''

''ఇంతకీ నా పాక ఎలా వుందో? ఎప్పుడో కొట్టుకుపోయుంటుంది. తిరిగి వెళ్లాక ఎక్కడుండాలి?''

''తాగుడు మానెయ్యాలి. డబ్బు రోజూ కొంత వెనకెయ్యాలి. సముద్రానికి దూరంగా పక్కా ఇల్లు కట్టుకోవాలి. పాపను బాగా చదివించాలి. గంగను సుఖపెట్టాలి''

''కొన్నివేల రూపాయలు పోగుచేసి మరేదైనా వ్యాపారం పెట్టుకోవాలి. కత్తిమీద సాములాంటి చేపల వేట నొగ్గెయ్యాలి''

పాములా మెలికలు తిరిగిపోతున్నాయి ఆలోచనలు.

''పాపను చూస్తే భయమేస్తోందండీ'' బావురుమంది గంగ.


''సార్ సార్ '' పంచప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పిలిచిన పైడిరాజు వైపు తిరిగాడు ఆహార పొట్లాలు పంచిన అధికారి. ఆఫీసర్.

''ఏంటీ పొట్లామిచ్చానుగదా! తినేసి మరోటి అడుగుతుండావా'' ఆఫీసర్ గుడ్లెర్రచేసి ఇచ్చినంత సరిపెట్టుకోవాలోయ్ ఇచ్చినోడికే మరో పొట్లాలిచ్చేట్లయితే అందరికీ ఎలా సర్దాలి? మీ బాబుగాడి సొమ్మేమన్నా దాచుంచావా అక్కడ'? కస్సుమన్నాడు

''కాద్సార్''

''మరి''

''మా పాపకు నాల్రోజులనుంచి పాలులేవండి. తల్లి పాలు కూడా లేవండి. కాసింత

## సంగీతా స్కీమ్

వ్యాపారం కోసం రకరకాల పథకాల్ని మనం చూస్తూ వుంటాం! కేరళకు చెందిన సంగీతా మ్యూజిక్ అకాడెమీ ట్రస్ట్ ఈ మధ్యన అలాటి ఓ సరికొత్త స్కీమ్‌ను ప్రకటించింది. ఎవరైనా రెండు వేల రూపాయల్ని ఆ ట్రస్ట్ వద్ద డిపాజిట్‌గా వుంచితే... సంగీతా కేసెట్ సంస్థ ప్రతినెలా వారి జీవితాంతం వారికిష్టమైన ఓ కేసెట్‌ను పంపుతుంది! ఒకవేళ ఆ రెండువేల రూపాయలు కావాలనుకుంటే... మూడునెలల నోటీసుతో తిరిగి ఇచ్చేస్తారట! సో... సంగీత ప్రియులూ! మంచి ఛాన్సే ఇది!

—జూపిటర్

పాలపాడి ఇప్పించండి సార్''

ఆఫీసర్ కనుబొమ్మలు పైకి లేచాయ్. అంత మాటంటావురా వెధవా అన్నట్లుగా.

''ఇంకా పాల పాడిరాలేదు. కొరకొరా చూస్తూ ''వస్తే పట్టుకురామా? మీరు అడిగేదాకా ఊరుకుంటామా లేక అమ్మకు తింటామనుకున్నారా! పొద్దస్తమానం తిప్పల బడి సప్లయి చేస్తూనే వున్నాం. పాపమనేవాడే లేడెవ్వడు.''

''అది కాద్సార్''

''ఏదికాదట''

''మూన్నెళ్ళ చంటిది పాలు లేకపోతే''

''చస్తే చస్తుంది. ఎవడి గండం ఎవడి పిండం? మేమేం చెయ్యాలి. ఎందరికని సమాధానమివ్వాలి! ఛీ ఛీ వెధవ ఉద్యోగమై పోయింది.

* * *

ఐదోరోజు...

వరద పూర్తిగా తగ్గింది. ప్రకృతి బీభత్సానికి భయపడి దాకున్న సూర్యుడు మబ్బుపరదాల్ని తొలగించి వచ్చాడు.

పునరావాస కేంద్రంలోని వేల గుండె చెరువులకు గండ్లు పడ్డాయెప్పుడో.

నా ఇల్లెలా వుందో...

నా పొలమెలా ఉందో!

నా పశువులున్నాయో కొట్టుకుపోయాయో!

పక్కరిలో మా అమ్మాయి ఎలాగున్నదో

మా చిన్నోడింకా కనబడలేదు ఉన్నాడో

మా అమ్మ బతికే ఉందో లేక వరదల్లో...

ఎవరి ఆరాటం ఆందోళన వారిది. ఒకరొకరు పంచుకునేట్లు లేరు.

''ఏవండీ పాపండీ పాప'' గుడ్లు తేలేసిన పాపను వెర్రిగా చూపిస్తూ గట్టిగా అరిచింది గంగ.

ఎలాగైనా సరే ముఖ్యమంత్రిగారు రాగానే పాలపాడి అడగాలని అప్పుడే నిర్ణయించుకున్న పైడిరాజు చూపులు పాపమీదకెళ్ళాయి

పాప కదలడంలేదు. మెదలడంలేదు.

ముక్కుముందు వేలుంచి చూసాడు శ్వాస ఆడుతున్నట్లు లేదు. పాప ఛాతికి చెవి ఆనించి చూచి బెంబేలెత్తిపోయాడు.

''అయ్యో అయ్యయ్యో నా పాప నా పాప?'' అరిచాడు పిచ్చివాడిలా.

కేకవిన్న ఓ పెద్దమనిషి ఇటువైపొచ్చి పాప ఒళ్ళంతా తడిమి చూసాడు. ఏవేవో పరీక్షలు చేసి

''పాప చచ్చిపోయింది'' తేల్చేసాడు.

గంగ గుండె కవాటం ఢామ్మని పేలింది. పైడిరాజు మెదడుపొరల్లో కత్తికోతలు. నరాల్ని బ్లేడ్లతో కోస్తున్నట్టనిపించింది. శరాఘాతం తగిలినట్టు పడిపోయి తానే లేచాడు.

గుండెలు బాదుకుంటున్నారు. గోడుగోడున మొత్తుకుంటున్నారు ఇద్దరూ. నిర్జీవమైన పాపను గుండెలకు హత్తుకుంటూ.

ముఖ్యమంత్రిగారొచ్చారటా...

పదండి పదండి పదండెహె అన్నం పొట్లాలిస్తారు పదండి.

తొక్కిసలాట ఎక్కువైంది.

ప్రతిపక్ష నాయకుడు కూడా వచ్చారట

అయితే మరీ మంచిది నడవండి పదండి ... ఊ నడవండి.. తోసుకెళ్లండి... ఏయ్ జరుగు జరుగూ?

ఎటు పోవాలో ఎవరిని అడగాలో తెలియని దైవోపహతుల ఆక్రందనల్లంత దూరంనుంచే వింటున్నారు ముఖ్యమంత్రి. అధికారులతో చర్చిస్తున్నారు.

పది నిముషాల తరువాత జనంలోకి వచ్చారు.

''మీకందరికీ అన్నం పొట్లాలందుతున్నాయా''

''అందుతున్నాయండీ రోజుకోసారి''

''నీళ్లు అందుతున్నాయా''

''దొరుకుతున్నాయండీ''

''పాలపొడి అందిందా''

''అందిందండి'' గుంపులోంచి అన్నాడో అధికారి.

''మళ్ళీ మీ ఇళ్ళళ్ళకెళ్తారా?''


''వెళ్లి ఏం చెయ్యాలండీ కొంపాగోడూ ఉంటేగదా'' గొల్లుమన్నారెందరో?

రోదనలు హాహాకారాలు మిన్నుముట్టాయి. అవి ఆకాశానికంటి ప్రకృతిని కరుణించమని ప్రార్థిస్తున్నాయి.

హృదయ విదారక దృశ్యం ముఖ్యమంత్రిని కదిలించింది. అతని కనుకొలుకుల్లో మెరుస్తున్న నీటి బిందువులు ఆర్ద్రమైన గుండెకు నిదర్శనమైనాయి.

''ప్రకృతి మనమీద పగబట్టింది. మీ బాధలకు, ఆర్తనాదాలకు నా గుండె నీరైపోయింది. మిమ్మల్నెలా ఊరడించాలో నాకర్థం కావడంలేదు. ఎలాగైతేనేం... మిమ్మల్ని అన్నివిధాలా ఆదుకుంటాం. ప్రతి కుటుంబానికి ఇరవైకిలోల బియ్యం ఉచితంగా ఇప్పిస్తాం. తీసుకెళ్ళండి. తర్వాత జనతావస్త్రాలిప్పిస్తాం. అవి కూడా ఉచితంగా ఇప్పిస్తాం'' ఆపైన మాట్లాడలేకపోయారు. గొంతు పూడుకుపోయింది.

ప్రతిపక్ష నాయకుడు మరోపక్క జనాల్ని పరామర్శించాడు. ధైర్యం నూరిపోసాడు.



వెళ్లేముందు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ "ప్రకృతి వైపరీత్యానికి బలైన ప్రజలనాదుకునేందుకు ప్రభుత్వం శక్తికి మించి సహాయ కార్యక్రమాలు చేపట్టింది. నిరాశ్రయులందరికీ ఆహారపొట్లాలు పంచాం. పిల్లలకు పాలపొడి పంచాం. మంచినీరు పాకెట్లు కూడా పంచాం. వైద్యసిబ్బందిని వెంటనే పంపిస్తాం. అదృష్టవశాత్తు మనుషులెవ్వరూ చావలేదు. దానిక్కారణం మేము తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలే" సగర్వంగా సెలవిచ్చారు ముఖ్యమంత్రి.

"మీ అభిప్రాయమేంటి" ప్రతిపక్ష నాయకుడ్ని ప్రశ్నించారు విలేకరులు.


"మా ప్రభుత్వం అధికారంలో వుండగా ధర్మం నాలుగుపాదాలా నడిపించాం. ప్రతిపక్ష నాయకుడు అందుకున్నాడు. అందుకే మా హయాంలో ప్రకృతి ఇంతగా ప్రకోపించలేదు. ప్రస్తుతం అధికారం చెలాయిస్తున్న ప్రభుత్వం ప్రజల ఆశల్ని వమ్ము చేసింది. అందుకే ప్రకృతి కన్నెర్ర చేసింది. కొంపాగోడూ ముంచేసింది. అన్యాయం, అధర్మం, అవినీతి హద్దులు దాటింది. నిరాశ్రయులకు, అన్నార్తులకు ఆహార పొట్లాలు అందించడంలో అనవసరమైన ఆలస్యం జరిగింది. ముక్కిపోయిన బియ్యంతో తయారైంది పులిహోర. రోజుకొక్కపూటే పొట్లాలు సప్లయి చేసారు. పాలపొడి కూడా తగినంత పంచలేదు. ఇప్పటికీ ఒక్కవైద్యుడు కూడా రాలేదిక్కడికి. మనుషులు చావనంత మాత్రాన అంతా సక్రమంగా జరుగుందనడానికి వీల్లేదు"

ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుల మాటలేవీ కేంద్రంలోకెళ్ళలేదు. సప్లయి చేయ్యాల్సిన పాలపొడి డబ్బాలు రాజధానిలోనే మాయమైన సంగతి ఇద్దరికీ తెలీదు.

బాధలన్నీ మరచి శాశ్వత నిద్రలోకి జారుకున్న ముక్కుపచ్చలారని మూన్నెళ్ళ చిన్నారి బుగ్గలు తుడముతూ తరచి తరచి ఏడుస్తున్న గంగ, పైడిరాజుల గొంతులు బొంగురుపోయాయి.

వారికి లోకమంతా చీకటిగా కనబడుతోంది.

*




డిజైన్: శారద (జనగాం)